యమ,ఏమంటివి ఏమంటివి మానవ జాతి నీచమా ఎంత మాట ఎంత మాట!

మిమ్మల్ని వైతరణి వరకు వెంటాడి వేధించి ముప్పు తిప్పలు పెట్టి మీ ధర్మ సూత్రములను మంటగలిపి పతిప్రాణములను దక్కించుకొన్న సావిత్రి దే జాతి మానవ జాతి.

తన భకితో సాక్షాత్ పరమ శివుడినే ప్రత్యక్షం గావించి మీ పాశమును సైతం గడ్డిపొచగానెంచి ప్రాణ హరులైనే మిమ్మల్నే ప్రాణ భయంతో పరుగులెత్తించిన మార్కండేయుడిదే జాతో మా నవ జాతి.

నీచ నీచమన్న మాజాతి మూలమున ఏ అప్రతిష్ఠ మూటకట్టుకున్న మీరు నేడు జాతి జాతి అని మమ్మల్ని అపహేళన చేయుటయా? ఎంత ఉన్మాద మెంతవివేక మెంత కుసంస్కారము.

నేటి నుండి దేవుడధికుడు నరుడధముడన్న నీచ భావాన్ని పూకటి వేళ్ళతో సైతం పెకలించి వేసెద, మొక్కుల్నిపొందే ముక్కొటి దేవతలు, దిక్కులనేలే అష్టదిక్పాలకులు, మనుగడ నిచ్చే పంచభూతములు

సైతం హాజయహో నరుడా! అని హర్షించు ప్రధముగా సింహాసనమదిష్టించెద.

స్వర్ణమణిమయ ఈసభా మందిరమున, అకుంఠిత సేవా దక్ష పరివార సమూహ మధ్యమున, భూత ప్రేత పరిరక్షణా ధర్మ నిలయమైన ఈ రౌరవమున సర్వథా శతథా, శతథా సహస్రధ పాప పంకిలమైన కుల,మత,జాతి కూపములు సమూలంగా శాశ్వతంగా ప్రక్షాళన గావించెద.

ANY DOUBTS!!!

-B.PAVAN KUMAR,
PUC-1,
AP IIIT NUZVID,
KRISHNA DISTRICT.